# మంచిర్యాల ఎమ్మెల్యేగా ప్రేమ్‌సాగర్‌రావు

- భారీ మెజార్టీ సాధించిన కాంగ్రెస్
- మొదటి రౌండ్‌నుంచే ఆధిక్యత ప్రదర్శన
- రెండో స్థానంలో బీజేపీ, మూడోస్థానంలో బీఆర్‌ఎస్



సంబురాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

**మంచిర్యాలలో రౌండ్‌ల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు**

| రౌండ్‌నెం. | బీఆర్‌ఎస్ | కాంగ్రెస్ | బీజేపీ |
|---|---|---|---|
| 1 | 1743 | 5144 | 1948 |
| 2 | 1641 | 4076 | 2180 |
| 3 | 1634 | 4475 | 2635 |
| 4 | 1916 | 5615 | 2440 |
| 5 | 2692 | 4996 | 1765 |
| 6 | 2185 | 4757 | 2086 |
| 7 | 2021 | 4737 | 2264 |
| 8 | 2435 | 6130 | 1291 |
| 9 | 1877 | 5176 | 1359 |
| 10 | 2129 | 4957 | 2062 |
| 11 | 1787 | 4072 | 2475 |
| 12 | 1524 | 4479 | 1509 |
| 13 | 2046 | 5637 | 2531 |
| 14 | 1616 | 5291 | 1982 |
| 15 | 2024 | 5960 | 2675 |
| 16 | 2159 | 5711 | 1704 |
| 17 | 1533 | 5031 | 1246 |
| 18 | 1129 | 4253 | 1162 |
| 19 | 1500 | 5788 | 1301 |
| 20 | 1250 | 4709 | 1578 |
| 21 | 893 | 3270 | 1175 |
| పోస్టల్‌ఓట్లు | 255 | 1680 | 459 |

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 3: మంచిర్యాల అసెంబ్లీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నది. మంచిర్యాల కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేంసాగర్‌రావు తన సమీప ప్రత్యర్థి వెరబెల్లి రఘునాథ్‌పై 66,111 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ప్రేంసాగర్‌రావుకు 1,05, 940 ఓట్లు రాగా బీజేపీ అభ్యర్థి వెరబెల్లి రఘునాథ్ 39,829 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలవగా, బీఆర్‌ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావుకు 37,989 ఓట్లు సాధించి మూడోస్థానంలో నిలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి మొదటి రౌండ్ నుంచే ఆధిక్యతను ప్రదర్శించారు. ఎక్కడా మెజార్టీ తగ్గకుండా అన్ని రౌండ్లలో పైచేయి సాధించారు. 14 టేబుళ్లలో 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరిగింది. బీఎస్పీ నుంచి పోటీచేసిన తోట శ్రీనివాస్‌కు 1259 ఓట్లు, ఇంటిపెండెంట్లుగా పోటీ చేసిన గంగారెడ్డికి 1054 ఓట్లు, సౌళ్ల సందీప్‌కు 1889 ఓట్లు, హన్మాండ్ల శంకర్‌కు 739 ఓట్లు, రంగు మల్లేశ్‌కు 514 ఓట్లు, నయీంపాషాకు 630 ఓట్లు, నోటాకు 926 ఓట్లు వచ్చాయి. మొత్తం 17 మంది అభ్యర్థులు మంచిర్యాల అసెంబ్లీ బరిలో నిలవగా మిగిలిన వాళ్లందరికీ 350 ఓట్లు దాటలేదు. ముందునుంచి బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే తీవ్ర పోటీ ఉంటుందని భావించినప్పటికీ అనూహ్యంగా బీజేపీ బలం పుంజుకుంది. నడిచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో 4500, 5 వేల ఓట్లకు పరిమితమైన బీజేపీ ఈ సారి ఎన్నికల్లో 39,829 ఓట్లు రాబట్టుకుంది. తద్వారా పోటీలో రెండో స్థానంలో నిలిచింది.

**నియోజక వర్గంలో బలపడిన బీజేపీ**

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 3 : మంచిర్యాల నియోజక వర్గంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గత ఎన్నికలతో పోల్చితే ఈ ఎన్నికల్లో బలపడింది. 2018లో బీఆర్‌ఎస్‌కు 5200 (3.6 శాతం) ఓట్లు పడగా ఈ ఏడాది నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి వెరబెల్లి రఘునాథ్‌కు 21 రౌండ్లు పూర్తయ్యేసరికి 39,370 ఓట్లు పోలవగా, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 459 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 39,829 ఓట్లతో నియోజకవర్గంలో రెండవ స్థానంలో నిలిచింది. 2014లో బీజేపీ అభ్యర్థి ముల్కల్ల మల్లారెడ్డికి 11,584 (7.50 శాతం) ఓట్లు పోలయ్యాయి. నియోజక వర్గంలో బీజేపీ గతంతో పోల్చితే బలపడినట్లైంది.

**కాంగ్రెస్ నాయకుల సంబురాలు**

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 3 : మంచిర్యాల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా కొక్కిరాల ప్రేం సాగర్ రావు మొట్ట మొదటి సారి విజయం సాధించడంతో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాల్లో మునిగిపోయారు. డీజే సౌండ్ సిస్టం పాటలకు యువకులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. పెద్ద ఎత్తున పటాకులు కాల్చి సంబురాల్లో మునిగిపోయారు. ప్రేం సాగర్ రావు హాజీపూర్ మండలంలోని ముల్కల్ల ఐజా ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం నుంచి మంచిర్యాలలోని తన నివాసం వరకు ర్యాలీగా వచ్చారు. ఆయనకు ముల్కల్ల, వేంపల్లి, పాత మంచిర్యాల, మంచిర్యాలలో కాంగ్రెస్ కార్యకర్తలు స్వాగతం పలికారు.



నస్పూర్‌లో స్వీట్లు తినిపించుకుంటున్న కాంగ్రెస్, సీపీఐ నాయకులు

**నస్పూర్‌లో..**

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 3: కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఆ పార్టీ నాయకులు నస్పూర్ పట్టణంలో సంబరాల్లో మునిగితేలారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు బండారి సుధాకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 25 వార్డుల్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి సంబురాలు నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో పెద్ద ఎత్తున పటాకులు కాల్చి స్వీట్లు పంచారు. పలు ప్రాంతాల్లో మద్దతునిచ్చిన సీపీఐ నాయకులతో కలిసి కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీ హామీలను తప్పకుండా అమలు చేస్తున్నదన్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో ప్రేంసాగర్‌రావు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించిన ప్రజలకు, నెల పాటు పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుతా

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రేం సాగర్ రావు



గెలుపొందినట్లు పత్రం అందుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రేంసాగర్ రావు

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 3 : మంచిర్యాల నియోజక వర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మంచిర్యాల నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొక్కిరాల ప్రేం సాగర్ రావు అన్నారు. గురువారం ఎన్నికల కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వచ్చిన అనంతరం మీడియా పాయింట్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజక వర్గంలో ఐదు సంవత్సరాలు నాతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, పార్టీ కార్యకర్తలు ప్రజల కోసం పని చేశామని, వారు మాకు విజయాన్ని అందించారన్నారు. నేను ఎక్కడెక్కడైతే ఫోకస్ చేశానో అక్కడ బీజేపీ పార్టీ గెలువలేదన్నారు. ఖానాపూర్, కుమ్రం భీం ఆసిఫాబాద్, సిర్పూర్, మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజక వర్గాల్లో భట్టీ విక్రమార్క సైతం పాదయాత్ర చేశారని, పాదయాత్ర తర్వాతనే కాంగ్రెస్ బలపడిందన్నారు. వీటిలో మంచిర్యాల, ఖానాపూర్, చెన్నూర్, బెల్లంపల్లి నియోజక వర్గాలు కాంగ్రెస్ గెలుపొందాయన్నారు. మిగతా రెండింటిలో సైతం అభ్యర్థుల తప్పిదం వల్లనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓడిపోయారన్నారు. మంచిర్యాల నియోజక వర్గ ప్రజలు నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెడుతానన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోతో పాటు నియోజక వర్గ ప్రజలకు నేను ఇచ్చిన హామీలను ఐదేండ్లలోపే నెరవేరుస్తానన్నారు.

## మంచిర్యాల నియోజక వర్గం మొదటి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పీఎస్‌ఆర్

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 3 : మంచిర్యాల నియోజక వర్గం 2009–2010లో ఏర్పాటైంది. 1952లో లక్షెట్టిపేట నియోజక వర్గం ఏర్పడగా తర్వాత 2009లో మంచిర్యాలగా మారింది. మంచిర్యాల నియోజక వర్గానికి ఇప్పటి వరకు నాలుగు సార్లు జరిగిన శాసన సభ ఎన్నికలలో బీఆర్‌ఎస్ అభ్యర్థే విజయం సాధించారు. నియోజక వర్గం ఏర్పడిన తర్వాత ఐదవ దఫా 2023లో జరిగిన శాసన సభ ఎన్నికలలో మొదటి సారి కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేంసాగర్ రావు విజయం సాధించారు.

**మంచిర్యాల నియోజక వర్గ ఎమ్మెల్యేలుగా పని చేసిన వారు...**

| పదవీ కాలం | పార్టీ | ఎమ్మెల్యే |
|---|---|---|
| 2009–10 | టీఆర్‌ఎస్ | గడ్డం అరవింద రెడ్డి |
| 2010–14 | టీఆర్‌ఎస్ | గడ్డం అరవింద రెడ్డి |
| 2014–18 | టీఆర్‌ఎస్ | నడిపెల్లి దివాకర్ రావు |
| 2018–23 | బీఆర్‌ఎస్ | నడిపెల్లి దివాకర్ రావు |
| 2023–28 (ప్రస్తుతం) | కాంగ్రెస్ | కొక్కిరాల ప్రేం సాగర్ రావు |

**లక్షెట్టిపేట నియోజక వర్గ ఎమ్మెల్యేలుగా పని చేసిన వారు..**

| పదవీ కాలం | పార్టీ | ఎమ్మెల్యే |
|---|---|---|
| 1952–57 | సోషలిస్టు | విశ్వనాథరావు, కోదాటి రాజమల్లు |
| 1957–62 | కాంగ్రెస్ | జీవీ పితాంబర్‌రావు |
| 1962–67 | స్వతంత్ర | జీవీ పితాంబర్‌రావు |
| 1967–72 | కాంగ్రెస్ | జీవీ నర్సింగారావు |
| 1972–73 | కాంగ్రెస్ | జీవీ నర్సింగారావు |
| 1973–77 | కాంగ్రెస్ | కేవీ కిషన్ రావు (ఉప ఎన్నిక) |
| 1977–83 | జనతా | చుంచు లక్ష్మయ్య |
| 1983–85 | టీడీపీ | ఎం మురళీ మనోహర్ రావు |
| 1985–89 | స్వతంత్ర | జీవీ సుధాకర్ రావు (ఉప ఎన్నిక) |
| 1989–94 | కాంగ్రెస్ | జీవీ సుధాకర్ రావు |
| 1994–99 | టీడీపీ | గోనె హన్మంత రావు |
| 1999–04 | కాంగ్రెస్ | నడిపెల్లి దివాకర్ రావు |
| 2004–09 | కాంగ్రెస్ | నడిపెల్లి దివాకర్ రావు |

## జన్నారంలో కాంగ్రెస్ నాయకుల సంబురాలు

జన్నారం, డిసెంబర్ 3 : ఖానాపూర్ నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజఫర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద, తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద నాయకులు, కార్యకర్తలు పటాకులు కాల్చి స్వీట్లను పంచిపెట్టి సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిక్కిలినేని రాజశేఖర్, ఏ సుభాష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, రాజన్న, ఫసిఉల్లా, తదితరులు పాల్గొన్నారు.



జన్నారం : కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సంబురాలు నిర్వహించుకున్న నాయకులు

## జనరల్ మజ్దూర్ సమస్యల పరిష్కారానికి కృషి

- సింగరేణి మజ్దూర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు



మాట్లాడుతున్న వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు

శ్రీరాంపూర్, డిసెంబర్ 3 : సింగరేణిలోని జనరల్ మజ్దూర్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, సింగరేణి మజ్దూర్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆరుముల్ల రాజు పేర్కొన్నారు. ఆదివారం శ్రీరాంపూర్ కాలనీలో జరిగిన ఏరియా కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా మజ్దూర్ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సింగరేణిలో 30 శాతం కార్మికులు మజ్దూర్లు ఉన్నారని చెప్పారు. కార్మికులకు శాశ్వత పని విధానం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెంచర్ల సురేందర్, ముస్కె ఈశ్వర్ కుమార్, వెంకటేశ్, అన్వేశ్, మల్లారపు మహేందర్, ఘనరాజ్ పాల్గొన్నారు.

## 'అమ్మ ఒడి' ఎన్జీవో ఆధ్వర్యంలో అన్నదానం

బెల్లంపల్లి, డిసెంబర్ 3: అమ్మ ఒడి ఎన్జీవో అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతల సహకారంతో నిరుపేదలు, బాటసారులు, చిరువ్యాపారులు, అనాథలకు భోజనం అందించారు. కార్యక్రమంలో అమ్మ ఒడి బ్రాంచ్ మేనేజర్ హనుమాండ్ల మధుకర్, అమ్మ ఒడి సభ్యులు సువర్ణ, అమూల్య, కల్పన, సురేష్, యూసఫ్, లింగమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.